## 1962 సిబ్బందికి వేతనాలు చెల్లించాలి



జీతాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న సిబ్బంది

**కీసర, జూన్ 24:** పశుసంవర్ధకశాఖలో వైద్య సేవలందిస్తున్న 1962 సిబ్బందికి మూడు నెలల నుంచి జీతాలు లేక అనేక అవస్థలు పడుతున్నామని జిల్లాలోని పలు మండలాల్లో పనిచేసే పశుసంవర్ధకశాఖ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1962 సిబ్బందికి కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడు నెలల నుంచి సిబ్బందికి జీతాలు ఇవ్వలేక నానా అవస్థలకు గురి చేస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లోని జీతాలు ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఆక్రమణలు తొలగింపు



రోడ్డు పక్కన ఏర్పాటు చేసుకున్న దుకాణాన్ని జేసీబీతో తొలగిస్తున్న సిబ్బంది

**మేడ్చల్, జూన్ 24 :** మేడ్చల్ పట్టణంలో హౌసింగ్ బోర్డు కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా రోడ్లను ఆక్రమించుకొని ఏర్పాటు చేసుకున్న దుకాణాలు, ఇండ్ల ముందున్న షెడ్లను మున్సిపాలిటీ అధికారులు మంగళవారం తొలగించారు. పట్టణ ప్రణాళిక అధికారి రాధాకృష్ణారెడ్డి జేసీబీ, సిబ్బంది సాయంతో ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యాపారస్తులు, గృహ నిర్మాణ దారులు ట్రాఫిక్‌కు ఇబ్బంది కల్గించేలా రోడ్ల పైకి నిర్మాణాలు గాని, షాపులు ఏర్పాటు చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మధురానగర్ పార్కును అభివృద్ధి చేయాలి

**నేరేడ్‌మెట్, జూన్ 24:** మధురానగర్ పార్కును అభివృద్ధి చేయాలని కోరుతూ డీసీ రాజుకు మంగళవారం మధురానగర్ కాలనీవాసులు కలిసి వినతి పత్రం అందించారు. పార్కుకు ప్రహరీ నిర్మించాలని డీసీకి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొనారు.కమిషనర్ రాజును కలిసినవారిలో మధురానగర్ కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జి. సుమన్‌గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుధాకర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ చంటిబాబు, మెంబర్లు కె. శ్రీనివాస్. వెంకటేశ్వర్ రావు, భూషన్ యాదవ్, లక్ష్మారెడ్డి ఉన్నారు.



డిప్యూటీ కమిషనర్ రాజును కలిసి వినతి పత్రం అందిస్తున్న మధురానగర్ కాలనీవాసులు



మల్లాపూర్: నాయకులు,అధికారులతో కలిసి రోడ్లను శుభ్రం చేస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి



నేరేడ్‌మెట్: పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న కార్పొరేటర్, శానిటేషన్ అధికారులు

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**నేరేడ్‌మెట్,జూన్24:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉంటారని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. వర్షాకాలం ముందస్తు చర్యల్లో భాగంగా మల్కాజిగిరి శానిటేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గౌతంనగర్‌లో మల్లికార్జుననగర్ నుంచి ఈస్ట్ ఐఎన్‌నగర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో సంభవించే వ్యాధులను తరిమికొట్టడానికి ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని సూచించారు.చెత్త రిక్షాలలో చెత్తను వేయాలని రోడ్లపై చెత్తను వేయవద్దని అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తపదార్థాలు వేస్తే జరిమానా తప్పదని శానిటేషన్ సూపర్‌వైజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్:** కాలనీవాసులు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త ఆటో రిక్షా కార్మికులకు అందజేయాలని కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి అన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం డివిజన్లో చేపట్టిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన అధికారులు స్థానిక నాయకులతో కలిసి రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఏఎంహెచ్ఓ మధుసూదన్ రావు, శానిటేషన్ సూపర్‌వైజర్ సుదర్శన్, జవాన్లు యాదగిరి, ప్రభాకర్ ఎస్ఎఫ్ఏ లక్ష్మి, స్వప్న, లలిత, నాయకులు శ్రీనివాస్, వాసుగౌడ్, కృష్ణయాదవ్, రవి, రాజు యాదవ్, పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి స్పందన



రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

**మేడ్చల్, జూన్ 24:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య, రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో విద్యార్థులు, అధ్యాపకులకు నేత్ర, దంత పరీక్షలతో పాటు డయాబెటిక్, రక్తపోటు, ఈసీజీ, హిమోగ్లోబిన్, క్యాన్సర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. విద్యార్థుల నుంచి 80 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, డైరెక్టర్ సరోజా రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి, పీఆర్‌వో రవి సుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆసం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్‌పై అమెరికా దాడులకు నిరసన

**కీసర, జూన్ 24:** ఇరాక్‌పై సామ్రాజ్యవాద అమెరికా దాడులకు నిరసనగా దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని అహ్మద్‌గూడ, రాజీవ్‌గృహకల్ప కాలనీల్లో భారత కమ్యూనిస్టు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని సీపీఎం మండల కార్యదర్శి బంగారు నర్సింగ్‌రావు తెలిపారు. సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం ఇరాన్‌పై అమెరికా దాడులకు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పరుశురాం, మోహన్, రాము, లక్ష్మణ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఉంటాం



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

**అల్వాల్ జూన్ 24:** పేదలకు అండగా ఉంటామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి అన్నారు. మండల సీపీఐ కార్యదర్శి అమరావతి బాబు అధ్యక్షతన యాప్రాల్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల కార్యవర్గం సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను కుత్బుల్లాపూర్ మండలంలో ఆగస్టు 19 నుంచి 22 వరకు నిర్వహిస్తామన్నారు. ఈ సభకు దాదాపు 1000 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు సహదేవ్, రైతు సంఘం నాయకులు జంగయ్య ఏఐవైఎఫ్ నాయకులు సల్మాన్ బేగ్, పార్టీ నాయకులు చంద్రయ్య, మండల సహాయ కార్యదర్శి వెంకటేష్, మండల కార్యవర్గ సభ్యులు స్వామి, సంతోష, పద్మ, కృష్ణ, లలిత, కోమల, తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**రామంతాపూర్, జూన్ 24:** జూలై 9న అఖిల భారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.గణేష్ పిలుపు నిచ్చారు. మంగళవారం నాచారం, మల్లాపూర్ ప్రాంతాలలోని పరిశ్రమల యజమానులకు సమ్మె నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లుగా రూపొందించిందని, ఇవి పూర్తిగా కార్మిక వ్యతిరేకమైనవని విమర్శించారు. సమ్మెలో భాగస్వామ్యం కావాలని కార్మికులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సునీల్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం:ఎమ్మెల్యే



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, జూన్ 24:** పేదలకు మెరుగైన వైద్య సేవలు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో మౌలాలి డివిజన్‌కు చెందిన చంద్రకళ రూ.21 వేలు, సునీత రూ.21 వేలు, మోహన్ రూ.21 వేలు, వినాయక్‌నగర్‌కు చెందిన ఇందిరకు రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీతారాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు వెంకన్న, అమీనుద్దీన్, భాగ్యనందరావు ఉస్మాన్ , మారుతి ప్రసాద్ , వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



సుందరయ్య విజ్ఞాన కేంద్రానికి వెళ్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

**మేడ్చల్, జూన్ 24:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన మహాసభకు మేడ్చల్ డిపో ఆర్టీసీ ఉద్యోగులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం విజయవంతం చేయడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో ఉంద ని, అదే సమయంలో తమపై పని భారం రెట్టింపు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం తమ కుటుంబ సభ్యులకు సమయం కేటాయించలేకపోతున్నామని వారు వాపోయారు. సెలవులు, ఇతర శాఖ పరమైన సమస్యల పరిష్కారానికి సంస్థలో మానవ వనరుల శాఖ లేకపోవడంతో తాము అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ యూనియన్ నాయకులు మధు, శివ, శ్రీను, శ్రీధర్, యాదగిరి, ఉద్యోగులు శ్రీనాథ్, రాజు, శంకర్, సాయి, శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**CAUTION NOTICE**

General Public is hereby informed that our clients 1. Smt Komati Padmalatha, W/o. Komati Vasudev and 2. Mr. Komati Vamshi, S/o. Komati Vasudev, both are R/o. Plot No. 19/A, Akula Narayana Colony, Laxmi Nagar, Picket, Nehrunagar, Secunderabad are the absolute owners and possessors of the D.No. 3-108/3/2/47 (PTIN No. 1197202228), Plot No. 47 in Survey Nos. 44/A, 44/B, 44/C, 44/D, admeasuring 150 Sq.yards, situated Chengicherla, Ghatkesar, Ranga Reddy District by virtue of Registered Sale Deed Dated 07-11-2006, bearing Document No. 18636 of 2006, Registered at SRO Ghatkesar. It has come to the knowledge of our clients that some individuals / land grabbers / miscreants are trying to alienate the above-mentioned property by creating false and fabricated documents.

General Public is hereby cautioned not to enter into any kind of Agreement/s or Transaction/s with any person except our clients with regard to the above said property and anybody doing so shall do so at their own risk and peril and our clients shall not be responsible for the same in any manner whatsoever. Our clients will take appropriate legal steps both civil and criminal against such persons at their cost and consequences.

**MIR MUKARRAM ALI,**
**A NARENDER YADAV, Advocates**
**ALM LEGAL SERVICES,**
# Flat No. 203 "Century Square"
D.No. 16-8-921/1,
Near Nalgonda X Road,
Malakpet, Hyderabad, T.S-500 024,
**Contact: 9985932942.**

**PUBLIC NOTICE**

My client Mr. Shanigaram Mallesh, S/o. Late. Mallaiah, R/o. Aliabad, Shamirpet Mandal, R.R. District entered into an Agreement of Sale dated 18th day of June, 2025 with Mr. Mohammed Hadi Saleem S/o. Late Mohammed Khaja is R/o. H. No. 16-8-23/102, Zeba Apt. Kaladera, Chanchalguda, Hyderabad-24, for purchase of Plot bearing No.98, admeasuring 397.0 Sq. yards in in Survey No.742, situated at Lalgadimalakpet Village, Shamirpet Mandal, Medchal-Malkajgiri District, Bounded on the **North by:** Plot No.95, **South by:**40' Wide Road, **East by**:Plot No.97 and **West by:** 20' wide Road, paid token advance and part payment of sale consideration

If any person or persons having any claim, right, title or interest over the said property may contact the undersigned with relevant documents of title within (7) days hereof, failing which, my client will complete the transaction by executing Registered Sale Deed in his favour and the objections, if any, raised thereafter shall not be valid and deemed to have been waived.

**Sd/- SRI CHINTALA YADAIAH**
**REDDABOINA ANJAIAH**
**CHATHARABOINA RAJU**
Advocates
H.No.23-78/11,15th Cross,
R.K.Nagar, Anandbagh,Malkajgiri,
Hyderabad. 98492 69006,
9701814442

**PUBLIC NOTICE**

My client Mr. Shanigaram Mallesh, S/o. Late. Mallaiah, R/o. Aliabad, Shamirpet Mandal, R.R. District entered into an Agreement of Sale dated 18th day of June, 2025 with Mr. Rasheed Syed Ulhaq S/o. Late. Abu Sayeed Syed Mahmood, is R/o. H. No. 3-3-640,Qutbiguda, Hyderabad-500027, for purchase of Plot bearing Nos.1,2 and 3 totally admeasuring 432.0 Sq. yards or 361.15 Sq. Mtrs, in Survey No.553, situated at Lalgadi-malakpet Village, Shamirpet Mandal, Medchal- Malkajgiri District, Bounded on the **North by:** Plot No.04, **South by:** Road, **East by:** Weaker Section Colony and **Westby:** 15' wide Road, paid token advance and part payment of sale consideration.

If any person or persons having any claim, right, title or interest over the said property may contact the undersigned with relevant documents of title within (7) days hereof, failing which, my client will complete the transaction by executing Registered Sale Deed in his favour and the objections, if any, raised thereafter shall not be valid and deemed to have been waived.

**Sd/- SRI CHINTALA YADAIAH**
**REDDABOINA ANJAIAH**
**CHATHARABOINA RAJU**
Advocates
H.No.23-78/11,15th Cross,
R.K.Nagar, Anandbagh,Malkajgiri,
Hyderabad. 98492 69006,
9701814442

## మేడ్చల్ మున్సిపాలిటీ కమిషనర్‌గా చంద్రప్రకాశ్



బాధ్యతలు చేపట్టిన కమిషనర్ చంద్రప్రకాశ్, బదిలీపై వెళ్తున్న కమిషనర్ నాగిరెడ్డి

**మేడ్చల్, జూన్ 24 :** మేడ్చల్ మున్సిపాలిటీ కమిషనర్‌గా చంద్రప్రకాశ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మీర్‌పేట మున్సిపాలిటీ నుంచి బదిలీపై మేడ్చల్‌కు వచ్చారు. ఇప్పటి వరకు పని చేసిన నాగిరెడ్డి నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లారు. బదిలీపై వెళ్తున్న కమిషనర్ నాగిరెడ్డికి వీడ్కోలు పలుకుతూ, మేడ్చల్‌కు వచ్చిన చంద్రప్రకాశ్‌కు స్వాగతం పలుకుతూ మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది సత్కరించారు.

## దమ్మాయిగూడ కమిషనర్‌గా ఎన్.వెంకట్‌రెడ్డి



వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న బదిలీ అయిన కమిషనర్ నాగమణి

**కీసర,జూన్24:** దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్‌గా ఎన్.వెంకట్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం స్థానిక నాయకులు వెంకట్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దమ్మాయిగూడ మున్సిపాల్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేయాలి



కార్పొరేటర్‌కు వినతి పత్రం ఇస్తున్న కాలనీవాసులు

**రామంతాపూర్ జూన్ 24:** రామంతాపూర్ నెహ్రూనగర్‌లో డ్రైనేజీలైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ముత్తినేని జగదీష్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావుకు వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ నెహ్రూనగర్ బస్తీలో పర్యటించారు. బస్తీవాసుల సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ పర్యటనలో కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేస్తామని కాలనీ వాసులకు వాసులకు హామీ ఇచ్చారు తక్షణమే ఒక డ్రైనేజ్ లైన్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని, దీనికి సంబంధించి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఉప్పలయ్య, సురేష్, ముత్యం తదితర సంఘ సభ్యులు ఉన్నారు.

## సీఎం సభను వీక్షించిన కలెక్టర్



మూడుచింతలపల్లి రైతు వేదిక నుంచి సీఎం సభను వీక్షిస్తున్న కలెక్టర్ మను చౌదరి

**శామీర్‌పేట, జూన్ 24 :** రైతు భరోసా పథకం కింద రైతు ఖాతాల్లో పెట్టుబడి సాయం వేసిన సందర్భంగా సచివాలయం నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి సభను కలెక్టర్ మనుచౌదరి మంగళవారం మూడుచింతలపల్లి రైతు వేదిక నుంచి వీక్షించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు వజ్రేశ్ యాదవ్, తాసిల్దారు వెంకట నర్సింహ రెడ్డి, ఏవో రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు అదృశ్యం



భాగ్యలక్ష్మి,



ప్రవీణ్ (ఫైల్)

**జవహర్‌నగర్, జూన్ 24:** భార్య భర్తల మధ్య గొడవ కారణంగా భార్య అదృశ్యమైన ఘటన జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ దొండతోట సమీపంలో పొర్ల శ్రీను, భార్య భాగ్యలక్ష్మి, పిల్లలతో కలిసి నివసిస్తున్నారు. ఈనెల 19న రాత్రి భార్యాభర్తలు ఇద్దరు గొడవ పడ్డారు. ఈనెల20న ఉదయం శ్రీను పనికి వెళ్ళాడు.. ఈ క్రమంలో భాగ్యలక్ష్మి (35) ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్ళి తిరికి రాలేదు. దీంతో ఆమె ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. మంగళవారం కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**ప్రైవేటు ఉద్యోగి ..**

**మల్కాజిగిరి:** ప్రైవేటు ఉద్యోగి అదృశ్యమైన ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ కొండలు కథనం ప్రకారం ... వసంతపురి కాలనీకి చెందిన ప్రవీణ్ (25) ప్రైవేట్ ఉద్యోగిగా పని చేస్తుంటాడు. ఇతనికి భార్య సాహితి ఉంది. ప్రవీణ్ మరొకరితో సన్నిహితంగా ఉంటున్నాడని తరచూ గొడవలు జరిగాయి. మనస్తాపం చెందిన ప్రవీణ్ మంగళవారం ఇంట్లో నుంచి బయటకు వెళ్ళాడు. రాత్రికి ఇంటికి రాలేదు. ఆయన కోసం కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ దొరకలేదు. దీం తో తండ్రి మైసయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆలయం వద్ద రాజకీయ జెండాలను తొలగించాలి

**పోచారం,జూన్24:** పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని అయ్యప్ప స్వామి,ఆంజనేయ స్వామి ఆలయాల వద్ద ఉన్న రాజకీయ జెండాలను తొలగించాలని కోరుతూ ఆలయ ట్రస్టు చైర్మన్,పోచారం మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్ మంగళవారం కమిషనర్ వీరారెడ్డి, పోచారం సీఐ రాజు వర్మకు వినతి పత్రం అందజేశారు. భక్తుల కోరిక మేరకు ఆలయ ప్రాంగణం వద్ద ఎలాంటి రాజకీయ జెండాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పరిశ్రమల్లో కనీస వేతనాలు చెల్లించాలి

**చర్లపల్లి, జూన్ 24:** పరిశ్రమల్లో కార్మిక చట్టాలు అమలు చేసి కనీస వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు, చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు కోరారు. చర్లపల్లి పారిశ్రామికవాడ ఫేజ్1లోని విక్టర్ బయోసైన్స్ కంపెనీలో కార్మిక చట్టాలను అమలు చేయకుండా పరిశ్రమ యజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని పేర్కొంటూ మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించకపోవడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్, లివ్స్ వంటి కార్మిక చట్టాలను అమలు చేయడంలేదన్నారు. జీవో నెం 117ప్రకారం కంపెనీలో పనిచేసే పని స్వభావం మేరకు వేతనాలు చెల్లించకుండా మహిళా కార్మికులను భయ భ్రాంతులకు గురి చేస్తూ పనిచేయించుకుంటున్నారని ఆయన అన్నారు.

కార్మికుల శ్రమను దోచుకుంటున్న పరిశ్రమ యాజమాన్యంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా స్థాయిలో క్రీడాకారుల ఎంపిక

**శామీర్‌పేట, జూన్ 24 :** జిల్లా స్థాయిలో క్రీడాకారుల ఎంపిక బుధవారం జరుగనున్నట్టు శామీర్‌పేట మండల విద్యాధికారి కమలాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు బుధవారం ఉదయం 8 గంటలకు హకీంపేట తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ జరిగే ఎంపికకు హాజరుకావాలని ఆయన కోరారు.

## బీఏఎస్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 24:** బెస్ట్ అవైలెబుల్ స్కూల్ పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు గిరిజన అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. బీఏఎస్ పథకం కింద జిల్లాకు 35 సీట్లు మంజూరయ్యాయన్నారు. అందులో 3వ తరగతిలో ప్రవేశానికి 17 సీట్లు, 5వ తరగతి లో ప్రవేశానికి 9 సీట్లు, 8వ తరగతిలో ప్రవేశానికి 9 సీట్లు కేటాయించారన్నారు. గిరిజన తెగలకు చెందిన లంబాడ, ఏరుకుల, ఇతర ఉప- కులాలకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 27 సాయంత్రం 5:00 గంటల వరకు, దరఖాస్తు ఫారాలు కలెక్టరేట్‌లోని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తుతో పాటు కులం, ఆదాయం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ప్రస్తుతము చదువుతున్న పాఠశాల బోనాఫైడ్, రెండు ఫోటోలు సమర్పించాలని సూచించారు. వివరాలకు 9959159629 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

## విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ

**మేడ్చల్ రూరల్, జూన్ 24:** గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని బాసురేగడి గ్రామంలో గల సెయింట్ క్లారెట్ స్కూల్లోని పేద విద్యార్థులకు మేడ్చల్ మాజీ జడ్పీటీసీ, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. పేద విద్యార్థుల కోసం తన వంతు సహాయంగా పుస్తకాలు అందజేశానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోమలత, శిల్పా, విజయ్ కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై మురుగు..పరుగు

**అల్వాల్:** సర్కిల్ పరిధిలో మచ్చ బొల్లారం డివిజన్ అయ్యప్పనగర్ కాలనీ సమీపంలోని పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది.డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో రోడ్లపై మురుగునీరు పారుతుంది. గోపాల్ నగర్ వెళ్లే రోడ్డులో పాఠశాలలు ఉండడంతో ప్రతిరోజు ఉదయం స్కూళ్లకు వెళ్లే విద్యార్థులుఉద్యోగస్తులు అవస్థలు పడుతున్నారు.అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



రోడ్డుపై పారుతున్న మురుగునీరు

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**మల్కాజిగిరి, జూన్ 24:** రాఘవేంద్ర, గీతాభవానీ 11 కేవీ ఫీడర్ల పరిధిలో చెట్ల కొమ్మలను కొట్టివేస్తున్నందున బుధవారం విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నరసింహారెడ్డి నగర్, మారుతీ నగర్, బాలసరస్వతీ నగర్, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు వెంకటేశ్వరానగర్, దుర్గ నగర్, పటేల్ నగర్, ఎస్పీనగర్, హైదర్‌నగర్ ప్రాంతాల్లో, ఉప్పరిగూడ, గాయత్రీ నగర్ 11 కేవీ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉప్పరిగూడ, సంజయ్ గాంధీ నగర్, పార్థనబస్తీ, షిర్డీనగర్, రాజానగర్, సిల్వర్ స్ప్రింగ్ అపార్ట్మెంట్, రైల్వే హెచ్‌టీ సర్వీసెస్. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓల్డ్ మౌలాలి, సదులానగర్, చందాబాగ్, హ్యాపీ హోమ్స్, అండల్ నగర్, ఎస్పీ నగర్,పటేల్ నగర్, గ్రీన్ హిల్స్ కాలనీ, గాయత్రీనగర్, మీర్పేట్, తిరుమల నగర్, న్యూ శ్రీ నగర్ కాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ వెంకటరెడ్డి తెలిపారు. అంబేద్కర్ నగర్, జేకే కాలనీ 11 కే వీ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అంబేద్కర్ నగర్ మెయిన్ రోడ్డు, నేరేడ్‌మేట్, వాయుపురి బస్టాప్,శివ నగర్, మజీద్ ఏరియా, పోలీస్ క్వార్టర్స్, ఏఎస్ కాలనీ, శివనగర్,మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జే కే కాలనీ, సాయి నగర్, కాకతీయ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ లతా తెలిపారు.

**రామంతాపూర్:** రాఘవేంద్రనగర్ ఫీడర్ పరిధిలో బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 13 గంటల వరకు శ్రీగిరికాలనీ, సాయిరాం నగర్,బీరప్పగడ్డ,బ్యాంక్ కాలనీ,ధర్మపురి కాలనీ, ప్రశాంత్‌నగర్,రాఘవేంద్రకాలనీ, ఈస్ట్ కల్యాణ్ పురి,అదే విధంగాస్వరూప్‌నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు సౌత్ స్వరూప్‌నగర్, కెకెఆర్‌గార్డెన్,గాంధీనగర్,అంబేద్కర్‌నగర్, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఎం. నిఖిల్ తెలిపారు.

**జవహర్‌నగర్:** 11కేవీ శివాజీనగర్ ఫీడర్లో సంతోష్‌నగర్, సుక్కమ్మకుంట, విఘ్నేశ్వరకాలనీ, భద్రయ్యవెంచర్, సుభద్రమ్మకాలనీ ప్రాంతాల్లో బుధవారం ఉదయం 10నుంచి 12 గంటల వరకు , 11కేవీ సంతోష్‌నగర్ ఫీడర్లో... సంతోష్‌నగర్, చెన్నాపురం ప్రధాన చౌరస్తా, బీజేఆర్‌నగర్, పాపయ్యనగర్, నందమూరినగర్, సత్యనారాయణకాలనీ, మల్లికార్జున్‌నగర్, దుర్గాభవానికాలనీ, జ్యోతి రావ్‌కాలనీ ప్రాంతా ల్లో మధ్యాహ్నం 2నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నమని, ఏఈ సాంబశివరావు తెలిపారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**కీసర,జూన్24:** కీసర ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్స్ రూల్స్‌పై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఉదయం కీసరలోని అంబేద్కర్ చౌరస్తాలో రాచకొండ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.